శ్రీమతే రామానుజాయ నమః

శ్రీ భావనారాయణ శతకము

ఉ॥ శ్రీయుత శంఖచక్రధర ♦ శ్రీధర మేఘశరీర సారవి
ద్యాయతి వీరనిర్జర కృ ♦ పాకరధీర ప్రకార క్రూరదై
తేయ వినాశకారవర ♦ తీర్థవిహార కిశోర భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మవిలక్షణ రక్షణేక్షణా ౧

ఉ॥ వ్రాయుదునిన్ను గూర్చి బహు ♦ వారములైనను నేమి నీనుతిం
జేయుదుగాని యన్యనుతి ♦ జేయను నాభయమేమి నాకునీ
సాయము నెల్లవేళ ఫల ♦ సాయముగాదె సురేశ భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మ విలక్షణ రక్షణేక్షణా ౨

ఉ॥ చేయుదునీకునంకితము ♦ జేర్చుచు నీశతకంబునందు నే
జేయుదు నీగుణంబుల వి ♦ శేషములే నుతులెందు ముందులో
బాయని ప్రేమదప్పులను ♦ బట్టక నేలుమయింము భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మ విలక్షణరక్షణేక్షణా 3

ఉ॥ ఆయువునందు నర్ధశత ♦ మాయె రమారమినాకు దాపము
ల్వాయ వఘంబులారయ న ♦ పారమసాధ్యపు సంసృతింగనం
గాయ మనోబలంబులధి ♦ కంబుగ లేవెట్లుబ్రోతొ భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మ విలక్షణ రక్షణేక్షణా ౪

ఉ॥ ఖాయమ పుత్రమిత్రగృహ ♦ కామిని గోమహిషాదిచేతనా
దాయమదెల్ల కల్ల నిను ♦ దల్చునదెల్ల నిజంబయుల్లముం
భాయదదెల్ల సంతసము ♦ బర్వగ గొల్లగనల్ల భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మ విలక్షణరక్షణేక్షణా ౫

ఉ॥ జాయయె రాజ్యలక్ష్మి తవ ♦ సంతతి కాముక జుండు గంగయా
నాయె నఖండలుండ తగు ♦ నన్నగ నారదు డయ్యె బాత్రుడి
ట్లాయెను వంశవృద్ధి భవ ♦ దాశ్రిత మేమన నేను భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మ విలక్షణ రక్షణేక్షణా ౬

ఉ॥ మాయను బాయగా నసుర ♦ మర్దను భక్తుడుగాక లాతికిం
బాయుట దుర్లభంబని కృ ♦ పామతి దేశికులుచ్చరింతు రా
చాయ నిజంబ నెమ్మదిని ♦ జర్చనొనర్చిన నేను భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మ విలక్షణ రక్షణేక్షణా ౭

ఉ॥ మాయురెయున్న యీజగతి ♦ మానవకోటి మనీష లెల్లచో
న్యాయము సున్నయైనగడు ♦ నాదర మొప్పగ క్షీరనీరసం
న్యాయమెలర్పజీవుల యా ♦ ఖార్థము రక్షణజేతు భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మ విలక్షణ రక్షణేక్షణా ౮

ఉ|| శ్రేయమనంతపాదయుగ ♦ సేవనమబ్జజదేవరక్షకో
పాయమజాండ కీర్తికర ♦ భాసురమచ్యుత మస్మదీయసా
ఖ్యాయుతమద్భుతోక్తికర ♦ మైనది తావకపూజ భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మవిలక్షణ రక్షణేక్షణా ౯

ఉ|| కాయిక వాఙ్మనోదురిత ♦ కర్మలనేక మొనర్చినాడన
న్యాయపథుండనంబరగి ♦ నాడభవత్కృపజూపుమేలన
ల్పాయునరుండవైష్ణవుడ ♦ నాంధ్ర కవీశుడ నిత్యభావనా
రాయణభక్తపోషణమ ♦ దాత్మవిలక్షణ రక్షణేక్షణా ౧౦

ఉ|| ఏయదిమోక్షసాధనసు ♦ ఖేప్సితమన్య మతాంబుదాళిజి
ద్వాయువనాది మానిజన ♦ వర్తనమాత్మ శరణ్య మిష్టభో
గాయుతమ స్మదాదినిర ♦ తార్థితమెంచగనీవభావనా
రాయణభక్తపోషణ మ ♦ దాత్మవిలక్షణ రక్షణేక్షణా ౧౧

ఉ|| నాయకనాయికీ విలస ♦ నాభినయప్రదకీర్తనాంశ భూ
నాయక నారదస్తుతధ ♦ నావృత తత్త్వత్రయార్థపంచకా
వ్యాయితభక్తిభావన ప్ర ♦ పన్న జనాశ్రయదేవభావనా
రాయణభక్తపోషణ మ ♦ దాత్మ విలక్షణ రక్షణేక్షణా ౧౨

ఉ|| లాయరుపత్రికం జదివి ♦ లా మదిగూడఁగ గోటుఁ కెన్ని ప
ర్యాయములేగిచూచి సరి ♦ యైనవకీలును బెట్టుకొన్న దీ
ర్ఘాయువు గావలెన్నరులు ♦ వ్యాజ్యములాడుదమన్న భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మ విలక్షణ రక్షణేక్షణా ౧౩

ఉ|| సంయమి సోమవైష్ణవయ ♦ శ్రవత కామ్ప్రపన్న ధామస్వా
ధ్యాయవిలగ్న భాష్య రచి ♦ తాదిమక్షేమ మునీంద్ర సీమ శ్రీ
ప్రాయగురూత్తమామర నృ ♦ పాలమహీజమ్ముబోవు భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మ విలక్షణ రక్షణేక్షణా ౧౪

ఉ॥ శ్రీయతిరాజరాజ ముఖ ♦ శీతమయూఖ విరాజమానగం
గేయరహస్య మంత్రవ్రజ ♦ కీర్తనకల్పక భూజ బీజసం
ధాయక తేజ కంజసఖ ♦ ధర్మగురు ప్రజపింజ భావనా
రాయణభక్తపోషణ మ ♦ దాత్మ విలక్షణ రక్షణేక్షణా ౧౫

ఉ॥ నీయుశమెన్న నానురజ ♦ నీచరచందన కుంద క్షీరగం
గాయుమి తారకాద్రి శర ♦ కల్ప కదర్పణకాశ చంద్రికా
వాయుభుగాధి పాబ్జసుర ♦ వారణ మాదిగ జూపిభావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మ విలక్షణ రక్షణేక్షణా ౧౬

ఉ॥ డాయుదునేని భాగవతు ♦ డౌనను వానిననే స్తమొందగా
బోయెదనేని మీ కథల ♦ బొల్పెసలారగ బాడువానినే
బాయుదునేని యన్యమతి ♦ పద్ధతి జేరిన వానిభావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మవిలక్షణ రక్షణేక్షణా ౧౭

ఉ॥ చేయుదునీకు జోతనిదె ♦ చేయుదు నీపదకంజ పూజనే
జేయుదు నీదుకీర్తన వి ♦ శేషముగా తవదాసదాస్యముం
జేయుదు నష్టభక్తుల స ♦ జీవుని గామన జేయ భావనా
నారాయణ భక్తపోషణ మ ♦ దాత్మ విలక్షణ రక్షణేక్షణా ౧౮

ఉ॥ కోయిల కుంభకోణమహీ ♦ గోత్ర మనంతశయాంబనాది పు
ణ్యాయతనంబులందెచట ♦ నైన మిముంగనుగొంచు ద్రావిడా
మ్నాయ ముగింబఠించి పర ♦ మార్థమిల న్నరుడొందు భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మ విలక్షణ రక్షణేక్షణా ౧౯

ఉ॥ కోయిల మావిలేజివురు ♦ గోరు బతివ్రత నైజనాథుతో
బాయక నుండగోరు నర ♦ పాలుడు రాజ్యమునందగోరు నే
నాయుశతంబుగోరుదు త ♦ వాంఘ్రుల నర్చనసేయ భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మవిలక్షణ రక్షణేక్షణా ౨౦

ఉ॥ ఆయపదార్థ నిష్టమన ♦ మార్ప్రపన్నుడు సేయనొందు నా
రాయణుబట్టణంబని య ♦ ర్థముగా మునుజెప్పలేదె గాం
గేయుడు భారతీయులకు ♦ గేవలమేనటు జేతు భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మవిలక్షణ రక్షణేక్షణా ౧౧

ఉ॥ పేయ్య సముద్రమందునను ♦ పేంద్రుడనందగి శేషతల్పముం
బాయక రక్షణేక్షచ్చనుర ♦ భాగమునందున మాసతీమణి
జాయనుదాల్చి లోకముల ♦ సారెకు బ్రోవుదువెన్న భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మవిలక్షణ రక్షణేక్షణా ౧౨

ఉ॥ చాయమగందు రేవిలుగు ♦ జంటకనుల్వొసదారి సెజ్జమే
ల్దోయలిలచ్చి గుజ్జమల ♦ తోరపుబక్కిజగంబునందు ఫ
ర్మాయిషి బత్తులందలర ♦ మాటికి బ్రోవగనీకు భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మవిలక్షణరక్షణేక్షణా ౧౩

ఉ॥ వాయువు పైత్యముం గఫము ♦ వారణదోషములంద్రు వైద్యవి
ద్యాయుతులైన పండితులి ♦ హంబున దేహులకెల్ల రోగము
ల్వేయగ నంబుజాక్షుడల ♦ చీడలడంచెడి వెజ్జు భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మవిలక్షణ రక్షణేక్షణా ౧౪

ఉ॥ పాయవు సుందిరం బెదన ♦ పాయపు బాపము విన్నదల్పు గు
ఱ్ఱాయన కమ్మ పాయిగుడు ♦ పందిననాకలిదీరునట్లు నా
ప్రాయము నంతశాయి హరి ♦ ప్రాపగు నంటిని గావ భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మవిలక్షణ రక్షణేక్షణా ౧౫

ఉ॥ తోయధిశాయి ధర్మమును ♦ దోల్త్రాకకొందరెటింగి పెద్దల
న్దాయుచు గూయుచుం మరల ♦ ధర్మవిధిజ్ఞత నండకంబను
ప్రాయుల ధర్మవర్తనుల ♦ పారమువాచకులౌట భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మవిలక్షణ రక్షణేక్షణా ౧౬

ఉ॥ తోయధిదేవితోయమిల ♦ దోడగునాపథమంచు నెంచియా
తోయధిశాయి వైద్యుడని ♦ తోడనెపొల్చిరి సూరులట్లనే
జేయుదు వారివైద్యమది ♦ జెన్నగునీకృపబ్రోవ భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మవిలక్షణరక్షణేక్షణా ౨౭

ఉ॥ మాయదుసుమ్మకీర్తి మరి ♦ మాయదు సుమ్మపకీర్తి పూర్వమా
మ్నాయ్యశుతేతిహాసముఖ ♦ న్యాయముసుమ్మిల మూర్తిసిద్ధిగాం
గేయవచానువర్తితస ♦ శీప్సిత భద్రకరుండ భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మవిలక్షణ రక్షణేక్షణా ౨౮

ఉ॥ గేయ విధేయ విష్ణురథ ♦ కీకట శేషశయాన సర్వలో
కాయన చింతితార్థిధన ♦ న్యాయ విచారణ జాయమానస్వా
ధ్యాయకులాయ ప్రత్యయయ ♦ ధార్ధ్యః యోదయ కాయ భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మ విలక్ష రక్షణేక్షణా ౨౯

ఉ॥ కూయఁగరాని కూఁతలను ♦ గూయుటదప్పె తదీయకోటిసం
బాయుట, దప్పె దేవుఁడని ♦ పల్కుక నార్యుని మానవుండు నా
నాయెనుఁదప్పె భాగవత ♦ నైచ్య మెఱుంగమిదప్పె భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మ విలక్షణ రక్షణేక్షణా ౩౦

ఉ॥ కాయమనిత్యమంచు కన ♦ కంబు పలుకక్కియటంచు బూమి మే
ల్దోయలు లెల్ల శోకనుచు ♦ తోయమువారలు దుద్దటంచు కం
జాయను నెంచి నే నినుని ♦ జంబనిదల్చెద బ్రోవు భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మ విలక్షణ రక్షణేక్షణా ౩౧

ఉ॥ చేయఁ బ్రపన్న కోట్లకిల ♦ జేతుల నెత్తి శిరంబువంచి మే
లాయెనటంచు దీవెనల ♦ లాగొనఁగూడఁగ దండమేసినే
జేయ దదీయ సంతతికి ♦ జెన్నగు నర్చనగావ భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మ విలక్షణ రక్షణేక్షణా ౩౨

ఉ॥ ఈయిల నాల్గు రూపముల ♦ నెంచు నుపాయములందు బంచమో
పాయ మెలర్చునంచను బ్ర ♦ పన్న విలక్షణ మూర్తులెందు లే
బ్రాయమునందు జెప్పిరి తి ♦ రంబని నమ్మితి నేను భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మ విలక్షణ రక్షణేక్షణా 33

ఉ॥ కోయిల గట్టనేర ధన ♦ కోట్లను బాతుల బెట్టనేర వా
తాయన చిత్రితావసథ ♦ మగ్రజ శ్రేష్ఠున కివ్వనేరనా
ప్యాయమునొంద నీకు గవి ♦ తాశతకంబిదు దేలు భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మ విలక్షణ రక్షణేక్షణా 3౪

ఉ॥ వ్రాయగజాలనొంటి సు ♦ రాజకనిష్ఠుడ కాపుమంటి మా
జాయగనేలుకొంటి మది ♦ సారెకు నక్కర దీర్చుతొంటి స
హ్వాయువు నీకటటి తవ ♦ భక్తిని నుంటిని యొంటి భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మ విలక్షణ రక్షణేక్షణా 3౫

ఉ॥ కోయన నిన్ను గూర్చి మన ♦ సోయన బద్ధదశాత్త భక్తి తే
దోయన నిశ్చయంబుగన ♦ రోయన గాలగ నెంచునీకు జో
తోయన నెమ్మి నన్ను దయ ♦ తో గడువేలవె నేల భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మ విలక్షణ రక్షణేక్షణా ౩౬

ఉ॥ ఓయన నొక్క మాటెదన ♦ మోయన రెండవ తూరి మాట నా
రాయణ యను నాడనొగి ♦ నాదల నెందు జతుర్థి నెంచిలో
నాయపదార్థ నిష్ఠమున ♦ నాయెను నీకృప నేను భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మ విలక్షణ రక్షణేక్షణా ౩౭

ఉ॥ తీయని తేనెలూరు తవ ♦ దివ్యపదాంబుజ తీర్థమానుశై
లేయము నేను భాగవతు ♦ లెగతియంచు పచించు నట్టి గాం
గేయుడ నేను లౌకికస ♦ శ్రీశ్రుతి ధర్మము మానలేని రా
ధేయుడగాను నిశ్చయమి ♦ దేమది నాగతి బ్రోవు భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మ విలక్షణ రక్షణేక్షణా ౩౮

ఉ॥ మాయని పేరమాయకుల ♦ మాయము జేసెడి ఛేదమాయిసూ
కాయమునిండ మాయమెద ♦ గన్పడకుండెదు మాయలాడనీ
మాయలమారి చేష్టలిక ♦ మాయవుగా నన్నుబ్రోవ భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మవిలక్షణ రక్షణేక్షణా ౩౯

ఉ॥ దాయమునివ్వ నీవ తెగు ♦ ధర్మమెద దగు దీవ లోకపా
దాయమునీవ దివ్యపర ♦ తత్వమునీవ జగంబునీవ యా
మ్నాయమునీవ జీవఘన ♦ న్యాయమునీవ నిజంబ భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మవిలక్షణ రక్షణేక్షణా ౪౦

ఉ॥ కాయము వెలర్చ నేలుకుల ♦ కాయక మొండెదిలేదు కాయికా
దాయము గాదు కాయమమ్ము ♦ తంబనగా గొఱగాదు కాయిదా
నాయము పాదు నేనుసిరి ♦ నాయనిజూడగబోదు భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మవిలక్షణ రక్షణేక్షణా ౪౧

ఉ॥ దాతలనెన్న నాల్గురు య ♦ థార్థముగా దనువందు నన్ననే
దాయలనెన్న నిక్కమగు ♦ దాయకుడీవగు దాయుమన్నయా
దాయమెటెన్న జీవులకు ♦ దాయము నీవగుచున్న భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మవిలక్షణ రక్షణేక్షణా ౪౨

ఉ॥ మాయకుడీవటంటి తిరు ♦ మంత్రమువింటి ద్వయంబుగంటి న
న్యాయమడంచునట్టి చర ♦ మార్థ మెదంగనుగొంటి మంటినే
రేయిబవళ్లు వానొగుల ♦ రెట్టిగ నిందలతొంటి భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మవిలక్షణ రక్షణేక్షణా ౪౩

ఉ॥ తోయలికిన్కగండు గడు ♦ దోడుగురుండటు శిష్యకోటికిం
బాయనితోడు రైతులకు ♦ బంటపొలమ్ముల దోడు దేవనా
కీయెడదోడు ముఖ్యమవ ♦ నీశ్వర నీవుగదయ్య భావనా
రాయణ భక్తపోషణ ♦ మదాత్మవిలక్షణ రక్షణేక్షణా ౪౪

ఉ॥ వాయుసఖుండుకంటె సుర ♦ పాలునకంటె కుబేరుకంటె స
ద్వాయువుకంటె రాత్రిచర ♦ దైత్యునికంటె యముండుకంటె శ్రీ
తోయనిధీశుకంటె వర ♦ ధూర్జటికంటె ఘనుండ భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మవిలక్షణ రక్షణేక్షణా ౪౫

ఉ॥ డీయనుసొమ్ము నీయగరి ♦ డీయనుబీదరు ఫీజుకన్న మో
డీయనలంచమన్న బుర ♦ డీయను హెూటలటన్న మంచివా
డీయను గోర్టుఖర్చుదగి ♦ డీయనుమూర్ఖుడు నేల భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మవిలక్షణ రక్షణేక్షణా ౪౬

ఉ॥ వాయిదమెల్లవేళ గుడి ♦ వాకిటమ్రోయఁగ గోదపేరుమే
ల్దోయిలిఁగూడి మార్గళి మ్ము ♦ దూత్తుల ముప్పదిబాడిపొంగలిం
జేయఁగనారగించి నను ♦ జెన్నుగనేలుదు వాడి భావనా
రాయణభక్తపోషణ మ ♦ దాత్మవిలక్షణ రక్షణేక్షణా ౪౭

ఉ॥ తోయధికన్యకుం దమిన ♦ ధోక్షుపు దేవికి నంచయానకుం
దోయజగేహకుం దులిత ♦ తోయజనేత్రికి దోయజారిపూ
ర్ణాయమ బింబశీధ్రిముఖకు ♦ బ్రజ్ఞనమస్కృతి జేతు భావనా
రాయణ భక్తపోషణ మ♦దాత్మవిలక్షణ రక్షణేక్షణా ౪౮

ఉ॥ వాయుపురజ్జులేలనొక ♦ వాయునమిచ్చిన నోమువాయిదా
వాయునునిండి సాయమున ♦ వారిగబొందది నీకిడంగ వా
లాయము నెవ్వరేనియటు ♦ లైతగు దే నినుగూర్చి భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మవిలక్షణ రక్షణేక్షణా ౪౯

ఉ॥ దోయిటనైన నీళ్లనొక ♦ దోసెడు నీకిడజాల బూజలం
జేయగజాల పాదసర ♦ సీరుహయుగ్మమునందు బూలతో
బాయని కూర్మినేనిదిగో ♦ బత్తినిమ్రొక్కెద బ్రోవు భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మ విలక్షణ రక్షణేక్షణా ౫౦

ఉ॥ తోయధిశాయికిం బుడమి ♦ తోయలికింగపిరంగశాయికిం
దోయద వేణికిం గలిమి ♦ తోయలికిందగు శేషశాయికిం
దోయద దానశీలికిని ♦ దోత్ర నమస్కృతి జేతు భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మ విలక్షణ రక్షణేక్షణా ౫౧

ఉ॥ ఈయకొలంది జెప్పదిహి ♦ హీయనినవ్విన నేమిలాతులీ
వీయకొనంగ నించునకు ♦ నీచగనంబడదీపి మానన
ట్లీయదలంతు నీశతక ♦ మింపుగ నేగొనుమయ్య భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మ విలక్షణ రక్షణేక్షణా ౫౨

ఉ॥ చేయజిరాయితిన్నిగుల ♦ జేయను బేరముసొమ్మునంద నే
జేయ నసాధ్యకృత్యముల ♦ జేటెద నెంచుచు గష్టమంచు నా
లాయము లాభముంగుతిచి ♦ లాలన జేయుచు బోవు భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మ విలక్షణ రక్షణేక్షణా ౫౩

ఉ॥ పూయుగనందుకొందు పెను ♦ పూతగ చందన మెల్ల వేళలో
దాయుమటంచు బెండ్ల మిడ ♦ దాయిపసాదము వెట్టనట్ల స్వ
స్థాయిగ నారగింతు వెద ♦ జల్లన నెల్లరనేల భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మ విలక్షణ రక్షణేక్షణా ౫౪

ఉ॥ ఊయలబెట్టి తల్లిముద ♦ మొప్పగనూచెడివేళ నిద్దురం
బోయెడి వేళ దృష్టిమయి ♦ బొల్పె సలారెడి వేళ రక్షకై
తాయెతుగట్టి దూపమిడి ♦ తల్చెడి వేళల బ్రోతు భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మ విలక్షణ రక్షణేక్షణా ౫౫

ఉ॥ ఈ యిల విష్ణుచిత్తునకు ♦ నింపుగగోదయనంగ బుట్టి వా
లాయమురంగ మందున క ♦ లాపసమానప్రసూనమాలిక
ల్పాయకనీకు నిచ్చితిరు ♦ పావువచించెను బ్రోవ భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మ విలక్షణ రక్షణేక్షణా ౫౬

ఉ॥ పోయెను నిండు జవ్వనము ♦ బోయెను దేహబలంబు మిక్కిలిం
బోయెనుదంతసార మిల ♦ బోయెను ప్రౌఢతనంబు నెంతయేం
బోయెను బుద్ధిజ్ఞానమును ♦ బోయెను ప్రోవుమునన్ను భావనా
రాయణభక్తపోషణ మ ♦ దాత్మ విలక్షణ రక్షణేక్షణా ౫౭

ఉ॥ న్యాయకుడొండు సత్యమతి ♦ దప్పకధర్మముజెప్పగొప్ప సం
ధాయకుడొండు వైరముల ♦ దాలిమి నొప్పగజెప్ప గొప్ప ధా
త్రేయికి నెంతయేని నిను ♦ రీతిగనంగడు గొప్ప భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మ విలక్షణ రక్షణేక్షణా ౫౮

ఉ॥ వాయుజ పుండరీకశుక ♦ వ్యాసపరాశర సవ్యసాచి గాం
గేయవిభీషణార్జున స ♦ తీసతి నారద రుక్మవస్త్రదై
తేయజ శౌనకార్కజను ♦ ధీమణులాదిగ బ్రోతు భావనా
రాయణ భక్త పోషణ మ ♦ దాత్మ విలక్షణ రక్షణేక్షణా ౫౯

ఉ. తోయజగంధి రాజ్యరమ ♦ తో గృవతోద్వార తోనుషంబుతో
దోయజనాభితో దులిత ♦ తోయజదృష్టులతో నిజంబుతో
దోయముతో గరంబలరు ♦ తోయముతో ననుబ్రోతు భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మవిలక్షణ రక్షణేక్షణా. ౬౦

ఉ. తీయనిపల్కు లిచ్చవగ ♦ దిన్నగజిల్కు మరుందు ముల్కువా
లాయము వేయ నల్కనెద ♦ లక్కన మొక్కడగుల్కు లచ్చిమే
ల్దోయలి తళ్కు మేననిను ♦ దోల్లిఫసంముగగూడ భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మవిలక్షణ రక్షణేక్షణా. ౬౧

ఉ. నాయకిజూడ లక్ష్మి నర ♦ నాయకుడీవగు దక్షులందు నార
రాయణనాము లిర్వురజె ♦ రాజిలు నాభిని బ్రుతుడోండు నా
రాయణ నాముడుండు నల ♦ రారెడి నామమె నీకు భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మ విలక్షణ రక్షణేక్షణా ౬౨

ఉ. ఓయిఘనుండ నీకగున ♦ టోయి జగంబుల నేలజాలుదే
మోయి మదాత్మరక్షణ న ♦ మోయనసేయగ రాదటోయి నే
నోయితవాంఘ్రిసేవమతి ♦ నోయి కడుంగడు బ్రోవు భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మవిలక్షణ రక్షణేక్షణా ౬౩

ఉ. పాయసమెంతయేని గడు ♦ పారగ మెక్కెడువేళనైన నా
చాయ నొకింతగావ దయ ♦ జాలగనుంచవదేని భూమి నా
రాయణనామ సార్థకము ♦ నందుట దుర్లభమెన్న భావనా
రాయణ భక్తపోషణ మదాత్మవిలక్షణ రక్షణేక్షణా ౬౪

ఉ. ఆయుశతంబునందు సగ ♦ మా నల నిద్దురనొంద బాల్యముం
బోయిన నొద్ది యౌవనము ♦ బొందుట నొద్ది కుమార దారలం
డాయుట నొద్ది వృద్ధతను ♦ డాయె నికెద్ది సుకంబు భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మవిలక్షణ రక్షణేక్షణా ౬౫

శుద్ధాంధ్రనిరోష్ఠ్యవృత్తము

ఉ॥ తాయిగదోయినేలు సురు ♦ దాల్చిన యందరికెన్నరో యిసీ
తాయిగాదన్నడంచు దెద ♦ దల్చిన నేరికి హాయి నేలిక
న్నాయనగాదటోయి ససి ♦ నాసన నీకగుదోయి భావనా
రాయణ భక్తపోషణ ♦ దాత్మవిలక్షణ రక్షణేక్షణా ౬౬

ఉ॥ కాయము జీవుడచ్యుతుడు ♦ గ్రాలను తత్వములెన్న మూడు నీ
కాయము జీవుడెల్లచోట ♦ గాంచగ నచ్యుతుడేలనుండు లో
కాయక నందురట్లుదగు ♦ బద్ధదశాత్ముడవీవె భావనా
రాయణ భక్తపోషణ ♦ దాత్మవిలక్షణ రక్షణేక్షణా ౬౭

ఉ॥ హాయిగ నీపదార్చకుల ♦ నంఘ్రుల బూజలొనర్చజాలి నీ
చాయనుజూడజాలి సర ♦ సంబుగ నిన్నెదదల్చజాలి నో
రేయడ నీదునామ నుతి ♦ నెంతయు జాలిన గ్రోతు భావనా
రాయణ భక్తపోషణ ♦ దాత్మవిలక్షణ రక్షణేక్షణా ౬౮

ఉ॥ పేయల నూటినిచ్చినను ♦ బేరగు ధర్మముసేయబూని గాం
గేయ వధూర్విధాన్యధన ♦ గేహములాదిగ నెన్నిటిచ్చినం
బాయునె బ్రహ్మహత్య తవ ♦ పాదయుగార్చనగాక భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మవిలక్షణ రక్షణేక్షణా ౬౯

ఉ॥ జ్యాయుడ వంతరాత్మతను ♦ ప్రాయుడవార్తి వినాశకారణా
జ్ఞేయుడ వార్యరక్షణ వి ♦ నేషుడవన్య మతాంధకారశీ
తోయజమిత్ర మాన్యుడవ ♦ ధోక్షజనాముడవెన్న భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మవిలక్షణ రక్షణేక్షణా ౭౦

ఉ॥ శాయమెసంగభక్తుడు హ ♦ ఠంబుగనిన్ను గుఱించి రాగమా
హాయనబాడి కీర్తనల ♦ హర్నిశలం జనువంగ ముక్తిసం
స్థాయముగాదె నీభజన ♦ మాత్మవినోదముదంబ భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మవిలక్షణ రక్షణేక్షణా ౭౧

ఉ॥ వేయివిధంబులం బెదన ♦ వీనప్రపత్తి త్వదంఘ్రికంజపూ
జాయుతినొంది ♦ మోక్షపథ ♦ సారముసందొగి దృప్తినొందితిన్
జాయుపిడగ్గ దర్గోలగు ♦ చాయనఘంబులు వోయెభావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మవిలక్షణ రక్షణేక్షణా ౭౨

ఉ॥ ప్రాయిడియైతలంచిన కృ ♦ పారసవీక్షణ బ్రోతువెల్లచో
బ్రాయిక మెల్లవేళనిది ♦ ప్రాయిగలాడవనేకరీతులం
బ్రాయమనంతమై వెలయు ♦ బ్రామిడిలేదెటులైన భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మవిలక్షణ రక్షణేక్షణా ౭౩

ఉ॥ మాయలమారివైతిమెయి ♦ మాయిజెలంగితి మాయమొప్పమేల్
బేయలగాచితీవబువి ♦ వేయివితంబులవేడ నిక్కటు
ల్మాయగజేసినావు పజ ♦ మాయురెనాననుబ్రోవు భావనా
రాయణభక్తపోషణ మ ♦ దాత్మవిలక్షణ రక్షణేక్షణా ౭౪

ఉ॥ తోయధిధీగభీరపద ♦ తోయజసార సురారిమారకా
శేయవరాంబరాంగధర ♦ శ్రీధరమారకుమారవేష స
త్తోయద భాశరీరముఖ ♦ తోయజవైరిప్రకార భావనా
నారాయణ భక్తపోషణ ♦ మదాత్మవిలక్షణ రక్షణేక్షణా ౭౫

ఉ॥ తోయరుహాక్ష ధర్మనయ ♦ దోహదనిత్యకృపాకటాక్షశ్రీ
నాయక దక్షరమ్యకమ ♦ లాలయవక్ష ప్రపన్నమోక్షగాం
గేయమునీశపక్షసుర ♦ గేహనివాసకరక్ష భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మవిలక్షణ రక్షణేక్షణా ౭౬

ఉ॥ సంయమనంబు జేసితివి ♦ చారపుసంసృతి నీవనేబహు
ప్రాయుడ సంభ్రమించచర ♦ ణాంబుజ పూజనొసంగజూడుగో
మాయువమెంచగాకు పవి ♦ మూర్ధమునాకిడుపల్ల భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మవిలక్షణ రక్షణేక్షణా ౭౭

ఉ॥ తోయమునింగి గ్రిమ్మరులు ♦ దోయలిలచ్చియిల్లాలపాడు వేం
చేయుట బత్తులెక్కువుగ ♦ జీరెడిచోటునకేల బూనవా
బాయక పెక్కు తీయనగు ♦ పాయసమల్పుడవౌనె భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మవిలక్షణ రక్షణేక్షణా ౭౮

ఉ॥ రాయతికంబులోమిగుల ♦ రాయడవై రమణాందిరంబు గై
రాయసకాండ్ర నేలదగు ♦ రాయసమొప్పదు రాలిపాటులే
కేయెడ నక్కసీల రహి ♦ నెంతయు ద్రుంచుదు వెన్న భావనా
రాయణభక్తపోషణ మ ♦ దాత్మవిలక్షణరక్షణేక్షణా ౭౯

ఉ॥ తాయి జగంబునందు గడు ♦ దాయమనందగునట్లు దేశికుం
డాయెను జీవకోట్లకిల ♦ డాలుగదీరుగ బ్రోచుపట్ల నీ
వాయెను జీవనంబిడుట ♦ కయ్యెడి పట్లనటొప్ప భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మ విలక్షణ రక్షణేక్షణా ౮౦

ఉ॥ ఓ యనగావు మంటి నయ ♦ యోయనుకొంటి నోయాఁడివంటి మే
లోయియటంటి బత్తి నెద ♦ లోగలదంటిని బొజ్జనిండగా
నోయిరమిమ్మటంటి గయి ♦ నొప్పగు నీకిడుటంటి భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మ విలక్షణ రక్షణేక్షణా ౮౧

ఉ॥ మాయలు పాపముల్దొలగ ♦ మాటికి నొప్పగు శాంతి గుప్తచాం
ద్రాయణ మాది సద్వ్రతము ♦ లంచని దెల్పిరి వాటినెన్న సా
పాయముగాదె భాగవతి ♦ వారివెదంకున జూడ భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మ విలక్షణ రక్షణేక్షణా ౮౨

ఉ॥ పేయనుడింభకుంబుడమి ♦ వేలుపుసంతిని గర్భిణీ సతిం
బాయక జంపు పాపముల ♦ పాయమనంజను సంతకన్న నా
రాయణు మానియన్య బరు ♦ డౌనను బాపము నెచ్చు భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మ విలక్షణ రక్షణేక్షణా ౮౩

ఉ॥ చేయను సాధనాంతరము ♦ సేయను మతాంతర మంత్ర పాఠముం
జేయను దేవతాంతరము ♦ సేయను దేశికు నిగ్రహంబునే
జేయు ననన్య సాధన వి ♦ శేషమదెట్లగొ తెల్పు భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మ విలక్షణ రక్షణేక్షణా ౮౪

ఉ॥ చేయగ బుణ్య కర్మలకు ♦ జింతిలినందగుగాని యాత్మ స
ర్వాయువు నంత మొందదగు ♦ నట్టి యఘంబుల జింత సేయు మే
లాయెనటంచు మరే పరులు ♦ నాత్మదలంచిన నిన్న భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మ విలక్షణ రక్షణేక్షణా ౮౫

ఉ॥ రోయుదు గంగ లేదు మది ♦ రోసము గాదు పసందుగాదునీ
రోయుట వాదు బత్తులను ♦ రూఢిగ బ్రోచుట సాదు చాలునే
వ్రాయుట నీదు కీర్తనల ♦ వారిగ నూదుముదంబు భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మ విలక్షణ రక్షణేక్షణా ౮౬

ఉ॥ కూయివినంగరాదో విన ♦ గోరిక లేదో మమాత్మ రక్షణం
బాయుటచేదో ముక్తజన ♦ పాలనగాదో పరుండబోదో దీ
ర్ఘాయువు నీయరాదో నిను ♦ గాంచిన పాపముబోదో భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మ విలక్షణ రక్షణేక్షణా ౮౭

ఉ॥ కోయలు మందులమ్ముతరి ♦ గూయుదె రెన్నియొ మందులందు వె
జ్జేయెడ నట్టి మందులను ♦ జెన్నని కొన్నను నష్టమౌను సు
మ్మీయది మామకాను భవ ♦ మేయగు జెప్పితి దేవ భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మ విలక్షణ రక్షణేక్షణా ౮౮

ఉ॥ చాయమగండు రాహువుర ♦ సాసుతు డింద్రగురుండు గేతువు౯।
చాయకుమారుడిందు భృగు ♦ సౌమ్యగ్రహంబుల చార మాపద।
జ్జేయునటందు రందులకు ♦ జింతిల నేగతినీవె భావనా।
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మవిలక్షణ రక్షణేక్షణా॥ ౮౯

ఉ॥ సాయముగమ్ము లెమ్ము ధర ♦ సంస్మృతిసమ్ము మృగమ్ము సమ్ము నే
జేయుదు జోతవమ్ము గడ ♦ సేయుదు పొమ్ము రుదావకీన సం
ధాయము దమ్ము సిమ్ము పర ♦ ధామము జేర్చు రమ్ము భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మవిలక్షణ రక్షణేక్షణా॥ ౯౦

ఉ॥ వ్రాయుదుగాని నోటనన ♦ రాదల వ్రాసిన దెల్ల నేను గై
సేయుదుగాని నీకనియు ♦ జీర్ణముగా నొగి నంచజాల స
న్న్యాయము సేయగాదు కవి ♦ తార్థము నొప్పగనుంచు భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మవిలక్షణ రక్షణేక్షణా ౯౧

ఉ॥ చాయనిసుంగు శాణయుగ ♦ జన్మన హాష్టదశార్ణ సప్తమా
మ్నాయగణేయరాసుల శ్రీ ♦ మంపడ జేయ దయున్న నన్ను నా
చాయను గష్టపెట్టకు మ ♦ సాధ్యము గాదిది నీకు భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మవిలక్షణ రక్షణేక్షణా ౯౨

ఉ॥ వ్రాయుడుగాని పద్దెముల ♦ వారిగ ముందుగ వ్రాయు పద్దెమా
పేయకుదోల్తచూలి మురి ♦ పెంబిరుచూలికి నుంచకుండు న
ట్లాయెను నాదుబుద్ధి సని ♦ నారయ నెందున్బ్రోవు భావనా
రాయణ భక్తపోషణ మదాత్మవిలక్షణ రక్షణేక్షణా ౯౩

ఉ॥ తాయినిదండ్రినిన్నుదిమి ♦ దాల్చినచో గొమరుండు రక్షక
స్థాయిగదోయి దంపతుల ♦ దల్ప బరస్పర ప్రేమ నాయకీ
నాయకులోయి రక్షకము ♦ నాకును నీవుగదోయి భావనా
రాయణ భక్తపోణ మ ♦ దాత్మవిలక్షణ రక్షణేక్షణా ౯౪

ఉ॥ పాయసమర్సెలప్పములు ♦ బప్పలగారెలు జారునట్లు మే
లోయికమూరుబిండ్లు బులు ♦ సొప్పగ గూర్చిన కాయగూరలుం
బాయకనారగించు మిదె ♦ పల్కురు నేతినినించ భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మవిలక్షణ రక్షణేక్షణా ౯౫

ఉ॥ మోయుదువెల్లవో భువి న ♦ మోఘముగాగమఠాహిఘోణిప
ర్యాయపరాకృతిం బ్రజల ♦ నందరి సర్వవిధంబులందమిం
బాయక నేలుదీవచట ♦ బ్రాభవవృద్ధి గణించి భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మవిలక్షణ రక్షణేక్షణా ౯౬

ఉ॥ నాయనపంటినిన్ను మరి ♦ నారదసన్నుతుడంటి నొంటినా
రాయణుడంటి నెమ్మది న ♦ హర్నిశలందున గావుమంటి దీ
ర్ఘాయువు నీయనుంటి పర ♦ మాత్ముడటంటిని నేను భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మవిలక్షణ రక్షణేక్షణా ౯౭

ఉ॥ చేయలతింజలంబడగి ♦ చేసిన పూజలనొందుదీవు వా
లాయముమేయిదాల్పు లెస ♦ లారశరణ్య మెఱుంగలావును
వ్వాయిబలే శబాసుతగు ♦ వార్తల నెన్నెదప్రోవుభావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మ విలక్షణ రక్షణేక్షణా ౯౮

ఉ॥ జాయకు నంబరీషుఁడు నర ♦ సమ్మను నామము నచ్యుతాఖ్యుఁడౌ
నాయన రామసోదరుఁడ ♦ నామము నాదు గోమారుఁడొందు లే
బాయపువాఁడు పేరు వర ♦ దార్యుఁడు నింవరి శ్రీవుభావనా
రాయణభక్తపోషణ మ ♦ దాత్మ విలక్షణ రక్షణేక్షణా ౯౯

ఉ॥ శ్రీయతిరాజ శేఖరు వి ♦ శేష దయాకరు భోగివీరు కా
షాయసువస్త్రధారు గురు ♦ సారసశిష్యకుమారు ద్రావిడా
మ్నాయ వరార్థ బోధకరు ♦ నైచ్యపరుండగ నేలు భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మ విలక్షణ రక్షణేక్షణా ౧౦౦

ఉ॥ జేయుఁడు లేడిలందలచ ♦ జిత్తమునం దజుఁడచ్యుతుండు నా
మ్నాయనుతుండ ఖండలుఁడ ♦ నాద్యుఁడ సంతుఁడమానుషాత్మ స
ర్వాయుఁడ మాయకుండఖిల ♦ రాజ్య రమావరుఁడీవ భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మ విలక్షణ రక్షణేక్షణా ౧౦౧

ఉ॥ కోయిలనుబ్బు ఱాళ్ళనిడు ♦ కోరిక నాకుఫలించలేదు వా
తాయనచిత్రితావసథ ♦ మైనను గట్టగ జేతగాదు నా
రాయణ నామసంస్మరణ ♦ మైతగునాకయి నూదుభావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మ విలక్షణ రక్షణేక్షణా ౧౦౨

ఉ॥ పాయురుపస్థపాదములు ♦ వాక్కు-కరంబులు గర్మజాలముం
జేయునునాస్యశ్రోత్రములు ♦ జిహ్వయు నక్షులు జర్మమెన్ననీ
కాయమునందు జ్ఞానవిధి ♦ గ్రాలెడిచిత్తముతోడ భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మవిలక్షణ రక్షణేక్షణా ౧౦౩

ఉ॥ తీయనిమాటలందనిసి ♦ తీరుగ జేడెలగూడి పూరుషు
ల్బాయని మోహమొందియెడ ♦ బాయదిదేమది నిత్యమంచునా
రాయణ చింతలేశమొగి ♦ నారయరజ్ఞతజేసి భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మవిలక్షణ రక్షణేక్షణా ౧౦౪

ఉ॥ తోయజనాభ పద్మపద ♦ ధూర్జటిసన్నుత పంకజాసనా
మ్నాయ వరప్రదానసుర ♦ నాధనుతాఘ వినాశ దేవకీ
తోయజగంధి పుత్రహరి ♦ ధూర్తజనాంతక శౌరి భావనా
రాయణభక్తపోషణ మ ♦ దాత్మవిలక్షణ రక్షణేక్షణా ౧౦౫

ఉ॥ రోయినిరిక్షనష్టమిని ♦ రూఢిగ దేవకిదేవి గర్భస
త్తోయధి పూర్ణచంద్రుడన ♦ దోర్బలమొప్పగబుట్టి పాపదై
తేయులజంపి కర్జముల ♦ దీరతనింపితికాదె భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మవిలక్షణ రక్షణేక్షణా ౧౦౬

ఉ॥ శ్రీయుతిరాజ శిష్యచయ ♦ శ్రేష్ఠగురుండగు నాంధ్రపూర్ణుడే
తాయిగనొవ్వ దేశికుడు ♦ దద్యమనాఖ్య వసుంధరన్మహా
ధ్యాయుడు రామసోదరుడు ♦ దప్పక బ్రోవుము భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మవిలక్షణ రక్షణేక్షణా ౧౦౭

ఉ॥ ఈయదె నీకు నేశతక ♦ మిచ్చితి వేగొనుమున్న క్రోధనా
హాయన పుష్యమాసమున ♦ నారయ సబ్బాణ శశాంబుఖాండగా
నీయెడ బంచయుగ్మనవ ♦ మీాంచుసమంబుగునన్న భావనా
రాయణ భక్తపోషణ మ ♦ దాత్మవిలక్షణ రక్షకేశవా ౧౦౮

శ్రీ భావనారాయణ శతకము సంపూర్ణము.

శ్రీమదచ్యుతశఠగోపయతిరాజ వరవర నిజగురుభ్యోనమః

తప్పొప్పుల పట్టీ.

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
9	౧౬	వండ	నుండ
15	౪౪	గురు	గురుం
14	౪౧	మెద	మెదం
17	౪౭	నక్షోత్కృష్ట	నక్షోత్కృజు
24	౬౦	సేషు	శేషు
31	౬	సాధ్యమని	సాధ్యము గాని
30	౯	నటుదు	నటుందు

13672